పోలింగ్ ప్రశాంతం

సత్తుపల్లి నియోజకవర్గంలో..



సత్తుపల్లిటౌన్: బారులుదీరిన మహిళా ఓటర్లు

- ఓటేసిన ప్రముఖులు
- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు

సత్తుపల్లి/సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మండలంలో అసెంబ్లీ ఎన్నికలు పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉదయం 9 గంటలకు 12.8 శాతం, 11 గంటలకు 32.57 శాతం, 1 గంటకు 44.86 శాతం, 3 గంటలకు 63.07శాతం, సాయంత్రం 5 గంటలకు 79.09 శాతం పోలింగ్ నమోదు కాగా.. మొత్తం 83.28 శాతంగా అధికారులు వెల్లడించారు. సత్తుపల్లిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా పాత సెంటర్ యూపీఎస్ పాఠశాలలో కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి, బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

స్వల్ప ఘర్షణలు..

ఎన్నికల సందర్భంగా కాకర్లపల్లి, ఎన్‌టీఆర్ నగర్, పాత సెంటర్, జేవీఆర్ కాలేజీ కేంద్రాల్లో రాజకీయ పక్షాల నాయకులు వాగ్వాదాలకు దిగి స్వల్ప ఘర్షణలకు పాల్పడ్డారు. పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళన కారులను తరమివేశారు. సత్తుపల్లి మండలం రామగోవిందాపురం, పట్టణంలోని 220 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు కొద్దిసేపు మొరాయించాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవడంతో పునరుద్ధరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏ పోలింగ్ బూత్ ఎక్కడ ఉందో తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయక పోవడంతో ఓటర్లు గందరగోళానికి గురైయ్యారు. పాత సెంటర్ హైస్కూల్లో మరుగు దొడ్లకు వాటర్ సదుపాయం సరిగ లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చింది. పోలింగ్‌లో యువత ఎక్కువగా ఉత్సాహంతో పాల్గొనడం కనిపించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



సత్తుపల్లిటౌన్: ఓటేసిన అక్క, తమ్ముడు



సత్తుపల్లి: పాత సెంటర్ హైస్కూల్లో సాయంత్రం 5 గంటల తరువాత క్యూలో ఉన్న ఓటర్లు



తల్లాడలో 18వ పోలింగ్ బూత్ వద్ద బారులుదీరిన ఓటర్లు



సత్తుపల్లిలో ఓటేసిన ట్రాన్స్‌జెండర్లు



సత్తుపల్లిటౌన్: వృద్ధురాలిని వీల్ చైర్‌లో తీసుకొస్తున్న దృశ్యం



సత్తుపల్లిటౌన్: చంటి బిడ్డతో ఓటేసిన మహిళ



తల్లాడలోని అన్నారుగూడెంలో..



సత్తుపల్లి: ఓటు వేసిన బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు



వేంసూరులో వృద్ధుడిని..



తల్లాడ: అన్నారుగూడెంలో తొలి ఓటు వేసిన రమ్య

వైరా నియోజకవర్గంలో



వైరాలో పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న ఎంపీ నామా, ఎమ్మెల్యే రాములునాయక్

వైరా: సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ ఘట్టం ముగిసింది. గ్రామాలలో సైతం ఉదయాన్నే ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. నియోజకవర్గంలో మొత్తం 86.60 శాతం పోలింగ్ నమొదైంది. వైరా నియోజకవర్గ వ్యాప్తంగా 5 మండలాల్లో 1,93,069 మంది ఓటర్లు ఉండగా.. తక్కువశాతం పోటింగ్ నమొదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో 88.82 శాతం నమోదు కాగా ఇప్పుడు దాని కంటే తక్కువ శాతం నమోదు అయింది. ఉదయం 7 గంటల నుంచి 9గంటల వరకు 8.40 శాతం, 11 గంటల వరకు 22.64 శాతం, ఒంటిగంటకు 46.77 శాతం, 3 గంటలకు 66.20, సాయంత్రం 5 గంటలకు 79.20 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో వైరా మున్సిపాలిటీ పరిధిలో 197 బూత్‌లో 5 గంటల తర్వాత కూడా ఓటర్లు బారులు తీరారు. అంతే కాకుండా మండలంలోని తాటిపూడిలో 218 బూత్‌లో రాత్రి 7 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఏన్కూరు మండలంలోని ఏన్కూరు, గార్లొడ్డు పోలింగ్ కేంద్రాల్లో సమయం మించిన తర్వాత కూడా ఓటర్లు బారులు తీరారు. చెదురు మదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ వైరాలోని 200వ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. సీపీఎం, జనసేన పార్టీ అభ్యర్థులు భూక్యా వీరభద్రం, సంపత్ నాయక్ వైరాలో పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని కొండ కొడిమెలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైరాలో పోలింగ్ సరళిని ఎంపీ నామానాగేశ్వరరావు, ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. వైరా ఏసీపీ ఎంఏ రహెమాన్, వైరా సీఐ సాగర్‌నాయక్ పోలిసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



వైరాలో పోలింగ్ కేంద్రంలో చిన్నారితో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్



వైరాలో సెల్ఫీస్టాండ్ వద్ద ఓ కుటుంబం..



వైరారూరల్: పిల్లలతో కలిసి ఓటు వేసిన మహిళ



వైరారూరల్: తాటిపూడిలో బారులుదీరిన ఓటర్లు



కారేపల్లి: పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్



కొణిజర్ల: తనికెళ్లలో బారులుదీరిన ఓటర్లు



కొణిజర్ల: చంటి బిడ్డతో మహిళ



కారేపల్లి: గాదెపాడు ప్రాథమికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో..

మధిర నియోజకవర్గంలో..



మధిర: మల్లవరంలో ఈవీఎం మొరాయించడంతో రాత్రి 7 గంటల వరకు క్యూలో నిలుచున్న ఓటర్లు

మధిర: మధిర నియోజకవర్గంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో మొత్తం 87.83 శాతం పోలింగ్ నమొదైంది. సెఎల్పీ నేత, మధిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క తన సతీమణి మల్లు నందిని, తనయుడు సూర్య విక్రమాదిత్యతో కలిసి మధిర పట్టణంలోని సుందరయ్య నగర్‌లో ఉన్న 178 పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదే విధంగా బీఆర్ఎస్ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తన స్వగ్రామం వైరా మండలంలోని కొస్టాల గ్రామంలో ఓటు వేశారు. బీజేపీ అభ్యర్థి పెరుమాళ్లపల్లి విజయరాజు తన స్వగ్రామం ఆత్కూరులో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధిర మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో, చింతకాని మండలం నాగులవంచలోని 100వ పోలింగ్ కేంద్రంలో, ఎర్రుపాలెంలోని 231 బూత్‌లో ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు ఈవీఎంని సరిచేసి పోలింగ్ ప్రక్రియను సజావుగా నడిపించారు. ఈ సందర్భంగా పలుచోట్ల పోలింగ్ కేంద్రాల వద్ద స్వల్ప ఆందోళనలు చోటు చేసుకున్నాయి. అదేవిధంగా మధిర పట్టణంలోని 186వ పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లు ఆలస్యంగా చేరుకోవడంతో పోలింగ్ పూర్తి కావడానికి ఎక్కువ సమయం పట్టింది. మధిర నియోజకవర్గం పరిధిలో మొత్తం 2,21,326 మంది ఓటర్లు ఉండగా 1,94,386 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌లు చింతకాని, ముదిగొండ, బోనకల్, ఎర్రుపాలెం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను వేర్వేరుగా సందర్శించారు.



మధిర: తొలిసారి ఓటు వేసిన కోనా శైలూష



ఎర్రుపాలెంలో బారులుదీరిన ఓటర్లు



మధిర: ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, కౌన్సిలర్లు



ముదిగొండలో ఓట్లు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు



ముదిగొండ: వెంకటాపురంలో దివ్యాంగురాలు..



ఎర్రుపాలెం: బంజరలో వృద్ధురాలిని తీసుకెళ్తున్న సహాయకులు



మధిర: మాటూరులో వృద్ధురాలికి ఓఆర్ఎస్ తాగిస్తున్న వైద్య సిబ్బంది



చింతకాని: నాగులవంచలో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు

నా ఫస్ట్ ఓటు.. హ్యాపీ



మొదటి ఓటర్లు ఉత్సాహంగా ఓటు వేసి బయటకు వచ్చిన యువకులు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మధిర, సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో గురువారం జరిగిన ఓటింగ్‌లో నూతన ఓటర్లు ఎంతో ఉత్సాహంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి సారి వేసే ఓటు ఎంతో హ్యాపీగా అనిపించిందని నూతన ఓటర్ల తమ అభిప్రాయాలను తెలియజేశారు.

ముదిగొండ/సత్తుపల్లిటౌన్/కొణిజర్ల

మొదటిసారి ఓటుతో అవగాహన కలిగింది..



భారత ఎన్నికల సంఘం నాకు ఓటు హక్కు కల్పించడంతో నా మొదటి ఓటు వీవీ ప్యాట్‌లో ఎంపిక చేసుకున్నాను. నా ఓటు హక్కును వినియోగించుకున్నాను.. చాలా సంతోషంగా ఉంది.

– ఎస్‌కే.అస్మా, ముదిగొండ

చాలా ఆనందంగా ఉంది..



నేను తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా ఆనందగా ఉంది. యువత ఉత్సహంగా ఓటింగ్‌లో పాల్గొనాలి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి. స్వచ్ఛందంగా నచ్చిన వ్యక్తికి ఓటు వేయాలి.

– ఎస్‌కే.తస్లీమా, సత్తుపల్లి

గర్వంగా ఉంది..

మొదటి సారిగా ఓటు వేయడం గర్వంగా ఉంది. ఓటు వేయడానికి కొద్దిగా నెర్వస్ అనిపించినా ఓటు వేయడం ఆనందంగా ఉంది. చేతి వేలిపై సిరా గుర్తు పడటంతో మంచి నాయకుడిని ఎన్నుకున్నా అనిపించింది. ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

– తాటి దీప్తి, బీటెక్ విద్యార్థిని, కొణిజర్ల

ప్రథమ ఓటు ప్రజాస్వామ్యానికి అంకితం..



ఓటు హక్కు వినియోగించుకోవడం పౌరుని హక్కుగా భావించి నా ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నాను. అది నా హక్కుగా భావించా, ఉత్సాహంగా, నా మొదటి ఓటు వేయడం ఎంతో సంతోషంగా ఉంది.

– ఉప్పు అవినాష్, ముదిగొండ బీసీ కాలనీ

ఓటు విలువైనది..



మొదటిసారి ఓటు వేయడం చాలా సంతోషంగా ఉంది. మేము బీటెక్ చదువుతున్నాము. ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి వచ్చాం. దూర ప్రాంతాల్లో ఉన్నవారు కూడా వచ్చి ఓటు వేసి ప్రజాస్వామ్య విలువను కాపాడాలి.

– సీహెచ్.హర్షిత, హన్విత, సత్తుపల్లి

తొలి ఓటు మధుర జ్ఞాపకం..

తొలిసారి ఓటరు గుర్తింపు కార్డు తీసుకుని పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయడం చాలా ఆనందంగా ఉంది. ఓటు వేయడానికి ఆతృతగా ఎదురు చూశాను. తొలి ఓటు వేసిన జ్ఞాపకం చాలా కాలం గుర్తుంటుంది.

– యాసా లక్ష్మీమణికంఠ, తనికెళ్ల

పోలింగ్ కేంద్రాల్లో వైద్య శిబిరాలు



మందులు అందిస్తున్న వైద్య సిబ్బంది

సత్తుపల్లిటౌన్: అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా సత్తుపల్లిలో ఏర్పటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద గంగారం పీహెచ్‌సీ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరాలు ఏర్పటు చేశారు.డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది,ఓటర్లకు ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు నరసింహారావు, అన్నమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలిసారిగా.. ట్రాన్స్‌జెండర్



వేమూరి కీర్తి అలియాస్ శ్రీనివాస్

కారేపల్లి: కారేపల్లి భారత్ నగర్ కాలనీకి చెందిన వేమూరి శ్రీనివాస్ అలియాస్ కీర్తి ట్రాన్స్‌జెండర్‌గా తొలిసారిగా ఓటు హక్కును పొందింది..గురువారం కారేపల్లి హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి ఆనందాన్ని పంచుకుంది. ట్రాన్స్‌జెండర్ పేరుతో మండలంలోనే తొలిసారిగా ఓటు హక్కు వచ్చిందని, ట్రాన్స్‌జెండర్‌గా తన ఓటును వినియోగించుకోవటం ఆనందంగా ఉందని ఆమె పేర్కొంది.

అభ్యర్థుల సందర్శన



కమలాపురం పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వస్తున్న కమల్‌రాజ్



ఎర్రుపాలెం: జమలాపురంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన భట్టి విక్రమార్క

ముదిగొండ/ఎర్రుపాలెం: మండలాల్లోని అసెంబ్లీ ఎన్నికల నేపథ్యాన గురువారం మధిర కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు మల్లు భట్టి విక్రమార్క, లింగాల కమల్‌రాజ్‌లు ఎరురపాలెం మండలంతో పాటుగా.. ముదిగొండలోని కమలాపురం, పెద్ద మండవ, ముదిగొండ గ్రామాల్లో లింగాల కమల్ రాజు, వల్లాపురం, వనంవారికిష్టాపురం, కమలాపురం, బాణాపురం, వల్లభి, ముదిగొండ, వెంకటాపురం గ్రామాల్లో మల్లు భట్టి విక్రమార్క లు పోలింగ్ జరిగిన తీరును నాయకులను కలిసి మాట్లాడారు. ఎవరి అభిప్రాయం వారికి నాయకులు తెలిపారు.

మద్యం సీసాలు పట్టివేత



చింతకానిలో ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్న మద్యం సీసాలు

చింతకాని: చింతకానిలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను గురువారం ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. మద్యం సీసాలను ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచినట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి 46 సీసాలను పట్టుకుని.. కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లెయింగ్ స్క్వాడ్ అధికారి ఆంజనేయ స్వామి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు



కరాటే పోటీలో ప్రథమ బహుమతి అందుకుంటున్న విద్యార్థి

పెనుబల్లి: మండలంలోని వీఎంబంజర్ గ్రామానికి చెందిన కరాటే విద్యార్థులు ప్రపంచస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటారు. ఈ నెల 23 నుంచి 27 వరకు అస్తన కజఖస్తాన్ దేశం వెళ్లి దాదాపు పది దేశాలతో తలపడి బంగారు, వెండి పథకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ ఆర్.బాలకృష్ణ తెలిపారు. అండర్ 25 సీనియర్ విభాగం ఆర్.బాలకృష్ణ కుమితేలో బంగారు పతకం, అండర్ 19 సీనియర్ మహిళ విభాగంలో వెండి, కుమితేలో బంగారు పథకాలు సాధించినట్లు మాస్టర్ బాలకృష్ణ తెలిపారు.